# 5 ఇళ్లకు 1 కెమెరా!



## బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలో నిఘానేత్రాలు

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: పాతిక మందికి ఒక నిఘా నేత్రం. ఒక్కో కెమెరాతో అయిదు ఇళ్లను అనుక్షణం గమనించే నిఘా కళ్లు. వంద ఎకరాలలో ఉన్న 650 ఇళ్లను చుడుతూ ఏర్పాటుచేసిన నిఘా వ్యవస్థ. ఇది నగరంలో తొలిసారిగా బంజారాహిల్స్ రోడ్డు నంబరు 12లోని శ్రీ వెంకటేశ్వర హౌస్ బిల్డింగ్ సొసైటీ(ఎమ్మెల్యే కాలనీ)లో ఏర్పాటైంది.

శ్రీ వెంకటేశ్వర హౌస్ బిల్డింగ్ సొసైటీ(ఎమ్మెల్యే కాలనీ) 100 ఎకరాల్లో విస్తరించి ఉంది. కాలనీలో మూడు వేలకుపైగా జనాభా కాలనీలో నివసిస్తున్నారు. కాలనీలోకి వచ్చే దారిలో బాటలు చాలాకాలంగా ఆక్రమణలకు గురయ్యాయి. వాహనాలన్నీ రహదారులపైనే నిలిచేవి. దీనికితోడు కాలనీలోకి రెండుసార్లు గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ్డారు. కాలనీవాసులంతా పోలీసులు, మున్సిపాలిటీ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేశారు. ఆందోళనలు నిర్వహించారు. పోలీసులు చొరవచూపి కాలిబాటపై ఉన్న చిరువ్యాపారులను తరలించారు. సమీప ఆసుపత్రుల వల్ల ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపారు. కాలనీలోకి వచ్చి వాహనాలు నిలుపుతున్న బయటి వ్యక్తులను పోలీసులు నియంత్రించగలిగారు.

### పరస్పర సహకారంతో..

కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించిన బంజారాహిల్స్ పోలీసులు అదే సమయంలో నిఘానేత్రాల ఆవశ్యకతను కాలనీవాసులకు తెలియజెప్పారు. కాలనీలోకి ఆగంతుకులు ప్రవేశించకుండా, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అనుక్షణం కాపాడే నిఘానేత్రాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ మేరకు పలుమార్లు కాలనీవాసులతో సమావేశమయ్యారు. ఫలితంగా సొసైటీ తన నిధుల్లోంచి రూ. 54 లక్షలను కెమెరాల ఏర్పాటుకు అందించింది. ఆ మేరకు 125 సీసీ కెమెరాలు, పర్యవేక్షణ, పరిశీలన కేంద్రం ఏర్పాటుచేశారు. నగరంలో ప్రతి వేయి మందికి ఒక నిఘానేత్రం ఉన్నట్లు ఇప్పటికే పోలీసు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అయిదిళ్లకు ఒక సీసీ కెమెరా ఏర్పాటు చేసిన ఘనత ఈ సొసైటీకే దక్కుతుంది.

### భద్రత ఉన్నచోటే అభివృద్ధి : సీపీ అంజనీ కుమార్

బంజారాహిల్స్, న్యూస్‌టుడే : ప్రజా భద్రత, రక్షణ ఉన్న ప్రాంతంలో అభివృద్ధి వేగవంతం అవుతుందని నగర పోలీసు కమిషనర్ అంజనీ కుమార్ అన్నారు. బంజారాహిల్స్‌లోని ఎమ్మెల్యే కాలనీలోని వెంకటేశ్వర కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో రూ.54 లక్షలు వెచ్చించి 125 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. బుధవారం వాటిని సీపీ ప్రారంభించారు. హౌసింగ్ సొసైటీ కార్యాలయంలోని మానిటర్‌లో కెమెరాల పనితీరు పరిశీలించారు. సీపీ అంజనీ కుమార్ మాట్లాడుతూ సీసీ కెమెరాల వల్ల నేర విచారణ త్వరగా ముగిసే అవకాశముందని పేర్కొన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటులో ఎమ్మెల్యే కాలనీ వాసుల చొరవ మిగిలిన వారికి ఆదర్శం కావాలి. వెంకటేశ్వర కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే సిద్ధయ్య మాట్లాడుతూ నేరాలను అరికట్టేందుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో సంయుక్త పోలీసు కమిషనర్ ఏఆర్ శ్రీనివాస్, బంజారాహిల్స్ ఏసీపీ సుదర్శన్, సొసైటీ ఉపాధ్యక్షులు ఎన్‌కే బెంజమిన్, కార్యదర్శి వీరారెడ్డి, కోశాధికారి రంగారెడ్డి పాల్గొన్నారు.

### వీటిపై దృష్టి పెట్టండి


కాలనీ ప్రవేశ మార్గంలో ఉన్న ఆసుపత్రులు మెడికల్ వ్యర్థాలను కాలువల్లో వదులుతున్నాయి. ఆ వాసన వల్ల స్థానికులు ఇబ్బందిపడుతున్నారు. కాలిబాటలపై ఉన్న వ్యాపారాలు పూర్తిగా తొలగించాల్సి ఉంది.



సీసీ కెమెరాల ప్రారంభంలో సీపీ అంజనీ కుమార్, సంయుక్త పోలీసు కమిషనర్ ఏఆర్ శ్రీనివాస్, ఏసీపీ సుదర్శన్, ఎమ్మెల్యే

### అందరి సహకారంతోనే..

– సిద్ధయ్య, శ్రీ వెంకటేశ్వర హౌస్ బిల్డింగ్ సొసైటీ(ఎమ్మెల్యే కాలనీ) అధ్యక్షుడు



కాలనీలో నిఘానేత్రాల ఏర్పాటులో కాలనీవాసులందరి సహకారం ఉంది. సొసైటీ నుంచి డబ్బులు చెల్లించినప్పటికీ అందరు మద్దతుతోనే ఈ కార్యక్రమం చేపట్టాం. నిఘానేత్రాలు ఉండటం వల్ల కాలనీ మరింత సురక్షితంగా ఉంటుందని భావిస్తున్నాం. రానున్న రోజుల్లో మరిన్ని కెమెరాలను కాలనీలో ఏర్పాటుచేసుకొనే అవకాశాన్ని పరిశీలిస్తాం.

### గస్తీ కొనసాగుతుంది..



–కళింగరావు, ఇన్‌స్పెక్టర్, బంజారాహిల్స్

నిఘానేత్రాల ఏర్పాటుతో పాటు కాలనీలో అనునిత్యం గస్తీ కొనసాగుతుంది. కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయా శాఖాల అధికారులతో కలిసి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తాం. కాలనీకి బంజారాహిల్స్ రోడ్ నంబరు 12కు మధ్యలో ఉన్న ఖాళీ స్థలం కారణంగా కొందరు ఆకతాయిలు అక్కడికి చేరుతున్నారు. అలాంటి వారిపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తాం.

# సీసీ కెమెరాల ఏర్పాటు అభినందనీయం

## సీపీ అంజనీకుమార్

బంజారాహిల్స్: సొసైటీ సొంత నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని సీపీ అంజనీకు మార్ అన్నారు. బంజారాహిల్స్ రోడ్ నెం.12లోని శ్రీ వెం కటేశ్వర హౌస్ బిల్డింగ్ సొసైటీ(ఎమ్మెల్యే కాలనీ)లో రూ.54 లక్షల వ్యయంతో 125 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయగా బుధవారం వాటిని కాంప్లెక్స్‌లో సొసైటీ సభ్యులతో కలిసి సీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సీసీ కెమెరాలు ఏర్పాటుతో నగరంలోని మిగతా ప్రాంతాలకు ఎమ్మెల్యే కాలనీ ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు జి.సిద్దయ్య, ఉపా



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న సీపీ అంజనీకుమార్

ధ్యక్షుడు ఎన్‌కే బెంజిమెన్, కార్యదర్శి కె.వీరారెడ్డి, కోశా ధికారి జి.రంగారెడ్డి, జి.మోహన్‌రెడ్డి, ఎ.చంద్రశేఖర్, కె.ప్రతాప్‌రెడ్డి, ఎం.నర్సింగ్‌రావు, క్లబ్ అధ్యక్షుడు రాజమ హేందర్‌రెడ్డి ఉన్నారు.

# ప్రతి కాలనీకి సీసీ కెమెరాలు అవసరం

- **నగర పోలీస్ కమిషనర్ అంజనీకుమార్**
- **ఎమ్మెల్యేకాలనీలో 125 సీసీ కెమెరాలు ప్రారంభం**



ఎమ్మెల్యే కాలనీలో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న సీపీ అంజనీకుమార్, డీసీపీ ఏఆర్.శ్రీనివాస్

బంజారాహిల్స్, జనవరి 6 : నేరాలను అదుపుచేయడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని నగర పోలీస్ కమిషనర్ అంజనీకుమార్ అన్నారు. బంజారాహిల్స్ రోడ్ నం 12లోని ఎమ్మెల్యే కాలనీలో శ్రీ వెంకటేశ్వర హౌజింగ్ సొసైటీ ఆధ్వర్యంలో రూ.55లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 125 సీసీ కెమెరాలను సీపీ అంజనీకుమార్ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వెస్ట్‌జోన్ డీసీపీ ఏఆర్.శ్రీనివాస్, బంజారాహిల్స్ ఏసీపీ సుదర్శన్, బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ కళింగరావు, వెంకటేశ్వర హౌజింగ్ సొసైటీ అధ్యక్షుడు సిద్దయ్య తెలిపారు. ఉపాధ్యక్షుడు ఎస్‌కే.బెంజిమెన్, కార్యదర్శి వీరారెడ్డి, కోశాధికారి రంగారెడ్డి, సభ్యులు మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్, ప్రతాప్ రెడ్డి, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# మెట్రో నగరాల మధ్య భద్రత విషయంలో పోటీ

## ● సీపీ అంజనీకుమార్

**బంజారాహిల్స్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి):** మెట్రో నగరాల మధ్య భద్రత విషయంలో పోటీ నెలకొందని, ఇలాంటి సమయంలో హైదరాబాద్ అభివృద్ధి విషయంలో తీసుకునే నిర్ణయాలు కీలకంగా మారుతున్నాయని సీపీ అంజనీకుమార్ అన్నారు. బంజారాహిల్స్ రోడ్డు నెంబరు 12 ఎమ్మెల్యే కాలనీలో శ్రీ వెంకటేశ్వర బిల్డింగ్ సొసైటీ ఆధ్వర్యంలో రూ. 55 లక్షలతో ఏర్పాటు చేసిన 125 సీసీ కెమెరాలను సీపీ బుధవారం ప్రారంభించారు. అంజనీకుమార్ మాట్లాడుతూ.. సీసీ కెమెరాల ఏర్పాటులో విదేశీ నగరాలతో హైదరాబాద్ పోటీ పడుతుందన్నారు. అమెరికాను దాటి రాని ఓ ప్రముఖ రీసెర్చ్ సెంటర్ బిలియన్ డాలర్లతో హైదరాబాద్‌లో కేంద్రాన్ని నెలకొల్పేందుకు ముందుకు వచ్చిందని గుర్తు చేశారు. స్నేహపూర్వక వాతావరణంతోపాటు భద్రత విషయంలో నగరంలో తీసుకుంటున్న జాగ్రత్తలే ఇలాంటి కంపెనీలు రావడానికి కారణమని వివరించారు. కార్యక్రమంలో జాయింట్ పోలీసు కమిషనర్ ఏఆర్ శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షుడు సిద్ధయ్య, ఎమ్మెల్యే కాలనీ క్లబ్ అధ్యక్షుడు రాజమహేందర్‌రెడ్డి, బృహస్పతి టెక్నాలజీ ఎండీ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

- సీసీ కెమెరాల కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించిన సీపీ అంజనీ కుమార్



**హైదరాబాద్, ఆంధ్రప్రభ** : నేరాలు తగ్గించడంలో సీసీ కెమెరాల పాత్ర ఎంతో కీలకమైందని హైదరాబాద్ సీపీ అంజనీ కుమార్ అన్నారు. బుధవారం బంజారా హిల్స్‌లోని ఎమ్మెల్యే కాలనీలో శ్రీవెంకటేశ్వర బిల్డింగ్ సొసైటీ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల కంట్రోల్ రూమ్‌ను సీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీసీ కెమెరాల ద్వారా 50 శాతానికిపైగా నేరాలను అదుపు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులకు సమానమని, అందుకే ప్రతి కాలనీలోనూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునేందుకు కాలనీ వాసులు కృషి చేయాలని తెలిపారు. బృహస్పతి టెక్నాలజీ సంస్థ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఎంతో అధునాతనమైనవని పేర్కొన్నారు. అనంతరం కాలనీ సొసైటీ అధ్యక్షుడు సిద్ధయ్య మాట్లాడు తూ, రూ.55 లక్షల వ్యయంతో ఎమ్మెల్యే కాలనీని సురక్షితంగా మార్చుకున్నామని తెలిపారు. రోడ్డు నెంబర్ 7, 8లలో మొత్తం 125 నిఘానేత్రా లను ఏర్పాటు చేయించామన్నారు. ఇక ఎటువంటి నేరాలు, ఉల్లంఘనలు జరిగినా వెంటనే సొసైటీ కార్యాలయంతో పాటు బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో వెంటనే తెలిసిపోతుందని తెలిపారు. బృహస్పతి టెక్నాలజీ వారు తక్కువ సమయంలో అప్పగించిన ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేసి అప్పగించారని తెలిపారు. ఈ సందర్భంగా బృహస్పతి టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజశేఖర్ మాట్లాడారు. అనుకున్నదానికంటే ముందుగానే అంటే రెండు నెలల సమయంలోనే ప్రాజెక్టును పూర్తిచేసి కాలనీ సొసైటీకి అప్పగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు ఎస్‌కే బెంజిమిన్, కార్యదర్శి కె.వీరారెడ్డి, కోశాధికారి జి.రంగారెడ్డి, సభ్యులు జి.మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# एमएलए कॉलोनी में सीसीटीवी कैमरे उद्घाटित



**हैदराबाद, 6 जनवरी-(मिलाप ब्यूरो)** नगर पुलिस आयुक्त अंजनी कुमार ने आज एमएलए कॉलोनी, बंजारा हिल्स स्थित श्री वेंकटेश्वरा बिल्डिंग सोसाइटी कमेटी के तत्वावधान में 55 लाख रुपये की लागत से लगाए गए 125 सीसीटीवी कैमरों का उद्घाटन किया।

कार्यक्रम को सम्बोधित करते हुए अंजनी कुमार ने बताया कि सुरक्षा की दृष्टि से सीसीटीवी कैमरे काफी कारगर साबित हो रहे हैं। उन्होंने सीसीटीवी कैमरों की उपयोगिता का विवरण देते हुए शहर के कॉलोनीवासियों से अपने-अपने क्षेत्रों में सीसीटीवी कैमरे लगवाने पर जोर दिया। उन्होंने बताया कि एमएलए कॉलोनी में भ्रिषपति टेक्नोलॉजी कम्पनी की ओर से 125 सीसीटीवी कैमरे रोड नं. 7 व 8 के बीच स्थापित किए गए और यह सभी कैमरे बंजारा हिल्स पुलिस थाने से जोड़े गए हैं। कम्पनी के प्रबंध निदेशक पी. राजशेखर ने बताया कि मात्र दो माह की समयावधि में 119 नार्मल फिक्स्ड कैमरे और 6 एएनपीआर (ऑटोमेटिक नम्बर प्लेट रिकगनिएशन) कैमरे लगाए गए। इन कैमरों की परिधि में आने वाले हर वाहन का नम्बर प्लेट रिकॉर्ड हो जाता है और इसकी ईमेज बंजारा हिल्स पुलिस थाने भेजी जाती है। इसके बाद यह ईमेज डाटा बेस के साथ कमाण्ड कंट्रोल सेंटर में दर्ज होगी।

कार्यक्रम में सोसाइटी के अध्यक्ष सिद्धय्या, उपाध्यक्ष एम.के. बेंजामिन, सचिव के. वीरा रेड्डी, कोषाध्यक्ष जी. रंगारेड्डी, जी. मोहन रेड्डी, ए. चंद्रशेखर, के. प्रताप रेड्डी, एम. नरसिंग राव और स्थानीय लोग उपस्थित थे।

# ఒక్కో సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం

## హైదరాబాద్ సీపీ అంజనీ కుమార్

**నవతెలంగాణ-బంజారాహిల్స్**

ఒక్కో సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని హైదరాబాద్ సీపీ అంజనీ కుమార్ అన్నారు. బుధవారం బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలో శ్రీవెంకటేశ్వర బిల్డింగ్ సొసైటీ ఆధ్వర్యంలో రూ.55లక్షలతో ఏర్పాటు చేసిన 125 సీసీ కెమెరాలను, కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సేఫ్ అండ్ సెక్యూరిటీ, కేసు ఇన్వెస్టిగేషన్, నేరాలను తగ్గించడంలో సీసీ కెమెరాలు కీలకంగా పని చేస్తాయని తెలిపారు. ప్రతి కాలనీలోనూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునేందుకు కాలనీవాసులు కృషి చేయాలని కోరారు. బృహస్పతి టెక్నాలజీ సంస్థ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఎంతో అధునాతనమైనవని పేర్కొన్నారు. అనంతరం కాలనీ సొసైటీ అధ్యక్షుడు సిద్ధయ్య మాట్లాడుతూ, రూ.55 లక్షల వ్యయంతో ఎమ్మెల్యే కాలనీని సురక్షితంగా మార్చుకున్నామన్నారు. రోడ్ నంబర్ 7,8లో మొత్తం 125 నిఘానేత్రాలను ఏర్పాటు చేయించామన్నారు. ఇక ఎలాంటి నేరాలు, ఉల్లంఘనలు జరిగినా వెంటనే సొసైటీ కార్యాలయంతో పాటు బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో వెంటనే తెలిసిపోతుందని తెలిపారు.



కార్యక్రమంలో బృహస్పతి టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజశేఖర్ పాపోలు, సొసైటీ ఉపాధ్యక్షుడు ఎన్.కె.బెంజిమిన్, కార్యదర్శి కె.వీరారెడ్డి, కోశాధికారి జి.రంగారెడ్డి, సభ్యులు జి. మోహన్‌రెడ్డి, ఎ. చంద్రశేఖర్, కె. ప్రతాప్‌రెడ్డి, ఎం. నర్సింగ్‌రావు, సుదర్శన్, ఇన్స్పెక్టర్ కళింగ రావు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

## కంట్రోల్ రూమ్ ప్రారంభం



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: నేరాలు తగ్గించడంలో సీసీ కెమెరాల పాత్ర ఎంతో కీలకమైందని హైదరాబాద్ నగర పోలీసు కమీషనర్అంజనీ కుమార్ తెలిపారు. బుధవారం బంజారాహిల్స్‌లోని ఎమ్మెల్యే కాలనీలో శ్రీ వెంకటేశ్వర బిల్డింగ్ సొసైటీ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల కంట్రోల్ రూంను సీపీ అంజనీకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాల ద్వారా 50 శాతానికి పైగా నేరాలను అదుపు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని అందుకే ప్రతి కాలనీ లోనూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసు కునేందుకు కాలనీ వాసులు కృషి చేయా లని తెలిపారు. బృహస్పతి టెక్నాలజీ సంస్థ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఎం తో అధునాతనమైనవని సీపీ అభినందించారు. అనంతరం కాలనీ సొసైటీ అధ్య క్షుడు సిద్ధయ్య మాట్లాడుతూ రూ. 55 లక్షల వ్యయంతో ఎమ్మెల్యే కాలనీని సురక్షితంగా మార్చుకున్నామని తెలిపారు. రోడ్ నంబర్ 7,8 లలో మొత్తం 125 నిఘానేత్రాలను ఏర్పాటు చేయించామన్నారు. ఇక ఎటువంటి నేరాలు, ఉల్లంఘనలు జరిగినా వెంటనే సొసైటీ కార్యాలయంతో పాటు బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్లో వెంటనే తెలిసిపోతుందని తెలిపారు. బృహస్పతి టెక్నాలజీ వారు తక్కువ సమయంలో అప్పగించిన ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేసి అప్ప గించారని తెలిపారు. ఈ సందర్భంగా బ్రాఏహస్పతి టెక్నాలజీస్ ప్రైవేట్ లిమి టెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజశేఖర్ పాపోలు మాట్లాడుతూ అనుకున్నదానికంటే ముందుగానే.. అంటే 2నెలల సమయంలోనే ప్రాజెక్టును పూర్తి చేసి కాలనీ సొసైటీ కమిటీకి అప్పగించి నట్లు తెలిపారు. కాలనీలో సాధారణ ఫిక్స్ డ్ కెమె రాలతో పాటు 6 అధు నాతనమైన ఏఎన్పీఆర్(ఆటోమేటిగ్గా నంబరు ప్లేటును గుర్తించే కెమెరా)లు ఏర్పాటు చేశామని తెలిపారు. వాటిని కాలనీల ప్రవేశ ద్వారాల్లో మూడు చోట్ల ఏర్పాటు చేశామని, కాలనీలోకి వచ్చి పోయే కార్లు , బైకుల నంబర్లను అవి రెప్ప పాటులో గుర్తించి భద్రం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు ఎస్.కె. బెంజిమిన్, కార్యదర్శి కె. వీరారెడ్డి, కోశాధికారి జి. రంగారెడ్డి, సభ్యులు జి. మోహన్‌రెడ్డి, ఎ. చంద్రశేఖర్, కె. ప్రతాప్‌రెడ్డి, ఎం. నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# కేసుల దర్యాప్తులో సిసిటివీల పాత్ర కీలకం

## ప్రారంభించిన నగర సిపి అంజనీకుమార్



మనతెలంగాణ/సిటీబ్యూరో : కేసుల దర్యాప్తులో సిసిటివీల పాత్ర కీలకమని నగర పోలీస్ కమిషనర్ అంజనీకుమార్ అన్నారు. నగరంలోని బంజారాహిల్స్‌లోని వెంకటేశ్వర కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను బుధవారం సిపి అంజనీకుమార్, జాయింట్ సిపి ఎఆర్ శ్రీనివాస్ ప్రారంభించారు. కాలనీలో 125 సిసిటివిలను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. దేశంలో భద్రత చాలా ముఖ్యమని, ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ప్రజలను భాగస్వామ్యం చేయడంతో నగరంలో శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయని అన్నారు. నగరంలోని ప్రతి సొసైటీలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. హైదరాబాద్‌లో శాంతిభద్రతలు అదుపులో ఉండడంతో చాలా కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని తెలిపారు. కాలనీల ప్రతినిధులు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, పోలీసులు పాల్గొన్నారు.

# City has second largest CCTV network

## CCTV cameras play vital role in containing crime, says Hyderabad Police Commissioner

**PNS** ■ HYDERABAD



The city has earned the distinction of having the second highest number of closed-circuit television (CCTV) cameras in the world after Chennai.

In fact, there are 480 CCTV cameras in the city for every one square km and 30 cameras for every 1,000 people.

To attract more and more investments to the city, Chief Minister K Chandrasekhar Rao tried to build the safe city image for the city after coming to power in 2014.

The state government and the police department took installation of CCTV cameras at various places in the city as a matter of prestige. They took steps to install CCTV cameras in the city on the lines of the CCTV network in London. The Telangana Police ranked number one in ensuring the installation of CCTV cameras. The police have also acquired special software to monitor footage from thousands of CCTV cameras installed across the city.

Against the police department's target to have 10 lakh CCTV cameras across the state, so far 6.65 lakh have been installed, including 99,095 in 2020 alone, says DGP M Mahender Reddy exuding confidence of reaching the target soon. With the help of the CCTV cameras network in the city, as many as 4,490 cases were solved.

Quantity-wise, the number of CCTV cameras are more in Hyderabad compared to those in Chennai. However, the total area of Chennai is only 426 square km as against Hyderabad's 625 square km area. On the basis of the number of CCTV cameras for every square km, Chennai ranked number one and Hyderabad ranked second.

Meanwhile, Hyderabad City Police Commissioner Anjani Kumar on Wednesday said that the CCTV cameras play a vital role in containing the crime, and this fact is proven on many occasions.

Speaking after inaugurating the CCTV Camera Control Room at Sri Venkateshwara Building Society Committee in MLA Colony at Banjara Hills here, the Police Commissioner said nowadays more than 50 per cent of the crime that's happening in the city is controlled by CCTV cameras.

One CCTV camera is equal to a hundred policemen, he explained and advised all the colonies and [illegible] to set up CCTV cameras in their residential areas.

Anjani Kumar said that the cameras set up by the 'Brihaspati Technology Company' are very advanced.

Society President Siddaiah said, "MLA's colony is now completely safe as with Rs [illegible] lakh a total of 125 surveillance cameras were set up in road No. 7 and 8."

Any crime and violation that happens around will be known immediately to the society office and the Banjara Hills Police Station, he added.

Brihaspati Technologies Private Limited Managing Director Rajasekhar Pap[illegible]u said, we have fixed 119 normal fixed cameras and 6 advanced Automatic Number Plate Recognition (ANPR) cameras and the backup can be taken even after a month.

All the CCTV cameras were also connected to the control room in the Colony Society Office and the Banjara Hills Police Station.

# సీసీ టీవీ కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించిన సీపీ



**హైదరాబాద్(ఆదాబ్ హైదరాబాద్):** నేరాల నివారణకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగ పడుతాయని నగరపోలీసు కమిషనర్ అంజనీకుమార్ అన్నారు. బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ 12లో శ్రీ వెంకటేశ్వర కోఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీలో ఏర్పాటు చేసిన సీసీ టీవీ కంట్రోల్ రూమ్‌ను బుధవారం సీసీ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర కోఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీలో 125 కమ్యూనిటీ సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.జాయింట్ సీపీఎఆర్ శ్రీనివాస్; కాలనీఅసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గన్నారు.

# నేరాల నియంత్రణలో

# సీసీ కెమెరాలు కీలకం

## ఎమ్మెల్యే కాలనీలో సీసీ కెమెరాల కంట్రోల్ రూం

## ప్రారంభించిన హైదరాబాద్ సీపీ అంజనీకుమార్



**హైదరాబాద్,(ఆదాబ్ హైదరాబాద్):** నేరాలు తగ్గించడంలో సీసీ కెమెరాల పాత్ర ఎంతో కీలకమైందని హైదరాబాద్ సీపీ అంజనీ కుమార్ అన్నారు. సీసీ కెమెరాల ద్వారా 50 శాతానికి పైగా నేరాలను అదుపు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని అందుకే ప్రతి కాలనీలోనూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునేందుకు కాలనీ వాసులు కృషి చేయాలని తెలిపారు. బుధవారం బంజారాహిల్స్‌లోని ఎమ్మెల్యే కాలనీలో శ్రీ వెంకటేశ్వర బిల్డింగ్ సొసైటీ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల కంట్రోల్ రూంను సీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బృహస్పతి టెక్నాలజీ సంస్థ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఎంతో అధునాతనమైనవని సీపీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం కాలనీ సొసైటీ అధ్యక్షుడు సిద్ధయ్య మాట్లాడుతూ రూ. 55 లక్షల వ్యయంతో ఎమ్మెల్యే కాలనీని సురక్షితంగా మార్చుకున్నామని తెలిపారు. రోడ్ నంబర్ 7,8 లలో మొత్తం 125 కెమెరాలను ఏర్పాటు చేయించామన్నారు. ఇక ఎటువంటి నేరాలు, ఉల్లంఘనలు జరిగినా వెంటనే సొసైటీ కార్యాలయంతో పాటు బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో వెంటనే తెలిసిపోతుందని తెలిపారు. బృహస్పతి టెక్నాలజీ వారు తక్కువ సమయంలో అప్పగించిన ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేసి అప్పగించారని తెలిపారు. ఈ సందర్భంగా బృహస్పతి టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజశేఖర్ పాపోలు మాట్లాడుతూ అనుకున్నదానికంటే ముందుగానే.. అంటే 2నెలల సమయంలోనే ప్రాజెక్టును పూర్తి చేసి కాలనీ సొసైటీ కమిటీకి అప్పగించినట్లు తెలిపారు. కాలనీలో సాధారణ ఫిక్స్ డ్ కెమెరాలతో పాటు 6 అధునాతనమైన ఏఎన్‌పీఆర్ ..ఆటోమేటిగ్గా నంబరు ప్లేటును గుర్తించే కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. వాటిని కాలనీల ప్రవేశద్వారాల్లో మూడు చోట్ల ఏర్పాటు చేశామని, కాలనీలోకి వచ్చి పోయే కార్లు , బైకుల నంబర్లను అవి రెప్పపాటులో గుర్తించి భద్రం చేస్తాయని తెలిపారు. ఆ చిత్రాలన్నీ కంట్రోల్ సెంటర్ డాటాబేస్‌లో సేవ్ అవుతాయని వివరించారు. నెల రోజుల తర్వాత కూడా కావాలంటే వాటి బ్యాకప్ తీసుకోవచ్చని చెప్పారు. సీసీ కెమెరాలను కాలనీ సొసైటీ ఆఫీస్‌లోని కంట్రోల్ రూంతో పాటు బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు కూడా అనుసంధానం చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు ఎస్.కె. బెంజిమిన్, కార్యదర్శి కె. వీరారెడ్డి, కోశాధికారి జి. రంగారెడ్డి, సభ్యులు జి. మోహన్‌రెడ్డి, ఎ. చంద్రశేఖర్, కె. ప్రతాప్‌రెడ్డి, ఎం. నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటులో బృహస్పతి టెక్నాలజీ సంస్థ దేశంలోనే ఎంతో ప్రాచుర్యం పొందుతోంది. ఎన్నోప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టులను సరైన సమయంలో పూర్తి చేస్తూ పేరు సంపాదించుకుంటోంది. గత రెండేళ్లలో ఆంధ్రప్రదేశ్ ఎన్నికల కమిషన్ కార్యాలయంతో పాటు ఇటీవల డా.వైఎస్సార్ హెల్త్ కేర్ ట్రస్ట్ లో కూడా సీసీ కెమెరాల ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేసింది.

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

## సీపీ అంజనీకుమార్



సీసీ కెమెరాలు ప్రారంభిస్తున్న సీపీ

**దిశ ప్రతినిధి, హైదరాబాద్:** నేరాలు తగ్గించడంలో సీసీ కెమెరాల పాత్ర ఎంతో కీలకమైందని హైదరాబాద్ సీపీ అంజనీ కుమార్ అన్నారు. బుధవారం బంజారాహిల్స్‌లోని ఎమ్మెల్యే కాలనీలో శ్రీ వెంకటేశ్వర బిల్డింగ్ సొసైటీ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల కంట్రోల్ రూంను సీపీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాలతో 50 శాతానికి పైగా నేరాలను అదుపు చేస్తున్నట్లు తెలిపారు. ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమన్నారు. అనంతరం కాలనీ సొసైటీ అధ్యక్షుడు సిద్ధయ్య మాట్లాడుతూ రూ.55 లక్షలతో ఎమ్మెల్యే కాలనీని సురక్షితంగా మార్చుకున్నామని తెలిపారు. రోడ్ నంబర్ 7,8 లో మొత్తం 125 నిఘానేత్రాలను ఏర్పాటు చేయించామన్నారు. బృహస్పతి టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజశేఖర్ పాపోలు మాట్లాడుతూ అనుకున్నదానికంటే ముందుగానే కనీసం 2నెలల సమయంలోనే ప్రాజెక్టును పూర్తి చేమన్నారు. సీసీ కెమెరాలను కాలనీ సొసైటీ ఆఫీస్‌లోని కంట్రోల్ రూంతో పాటు బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు కూడా అనుసంధానం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు ఎన్‌కే బెంజిమిన్, కార్యదర్శి కే వీరారెడ్డి, కోశాధికారి జీ రంగారెడ్డి, సభ్యులు జీ మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్, ప్రతాప్‌రెడ్డి, నర్సింగ్‌రావు పాల్గొన్నారు.